# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 19 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 336 | పేజీలు 06 | వెల : 6/-


## ఐటీఐలను ఆధునీకరిస్తాం

- రూ.2,324.21 కోట్లతో అభివృద్ధి చేస్తాం
- ఉన్నత సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం
- టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం
- నైపుణ్యం లేని సర్టిఫికెట్లు పనికి రావు
- యువతకు తగిన నైపుణ్యాలను అందిస్తాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ఏటీసీ) తీర్చిదిద్ది, యువతకు ఆధునిక శిక్షణ అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఏటీసీ ప్రాజెక్టుకు మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 40, 50 ఏండ్ల కిందటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారనీ, వాటి వల్ల ఉపాధి లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాను హైదరాబాద్‌లో ఇల్లు నిర్మించేటప్పుడు చాలా మంది ఇంజినీరింగ్ చేసిన వారు రూ.15, రూ.20 వేలకు పని చేస్తామని వచ్చారనీ, నిర్మాణ రంగంలో అనుభవమున్న తాపీ మేస్త్రీని సంప్రదిస్తే రూ.60 వేలు ఇస్తేనే వస్తానని చెప్పాడని గుర్తు చేశారు. నైపుణ్యం లేని పట్టాలు ఎందుకూ పనికి రావని ఆరోజే తనకు అర్థమైందని చెప్పారు. "40 లక్షల మంది యువతీ యువకులు ఉపాధి లేక రిక్రూట్మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. నా ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్.. సర్టిఫికెట్ ఉంటే సరిపోదు. సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉపాధి లభిస్తుందని నేను నమ్ముతున్నా. దుబారు లాంటి దేశాలకు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఉపాధి గ్యారెంటీ ఇస్తుంది. టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాల కోసం రూ. 2324 కోట్లతో 65 ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం. ఈ శాఖ నా దగ్గరే ఉంది. నేనే స్వయంగా ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తా. మధ్య, దిగువ తరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ చేపట్టాం" అని తెలిపారు. ఐటీఐల్లో విరివిగా చేరాలని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "మేం పాలకులం కాదు సేవకులం అనే విషయాన్ని మర్చిపోవడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగ సమస్య అత్యంత కీలక పాత్ర పోషించింది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది" అని మరోమారు స్పష్టం చేశారు.

### టాటా భాగస్వామ్యంతో ఏటీసీ ప్రాజెక్ట్

రాష్ట్రంలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేండ్లకుగానూ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చు కుంది. ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఈ కేంద్రాల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమించనున్నది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘకాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్పకాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. పదేండ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేండ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ.2016.25 కోట్లు (86.74). ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయి.

## నీట్ పేపర్ లీకేజీపై హైదరాబాద్‌లో 'స్టూడెంట్ మార్చ్'

- 24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడం న్యాయమేనా..!
- అక్రమాలపై సుప్రీం జడ్జితో విచారణకు డిమాండ్
- అవకతవకల ఎన్‌టీఏను రద్దు చేయాలి
- పరీక్షా పే చర్చ అనే మోడీ.. నేషనల్ పరీక్షపై చర్చ చేయాలి
- స్పందించకుంటే కేంద్ర మంత్రులను అడ్డుకుంటాం
- రాష్ట్ర విద్యార్థి, యువజన సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అవకతవకలు జరిగిన ప్రతిష్టాత్మక నీట్ పరీక్షను రద్దు చేయాలంటూ విద్యార్థి, యువ జన లోకం కదం తొక్కింది. మోడీ ప్రభుత్వం మౌనం వీడాలంటూ హైదరాబాద్ నగరం నడిబొడ్డున గర్జించింది. నీట్ పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, తక్షణమే నీట్ పరీక్ష నిర్వహించిన ఏజెన్సీ ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని, పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ వై-జంక్షన్ నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు స్టూడెంట్ మార్చ్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తోపాటు విద్యార్థి, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొని ప్రసంగించారు. దేశంలో నీట్ పరీక్ష మే 5న జరిగిందని.. అంతకంటే ముందే బీహార్‌లో పేపర్‌ను రూ.30 లక్షల నుంచి 50 లక్షల వరకు అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హర్యానాలో హిందీ మీడి యం బదులుగా ఇంగ్లీషు మీడియం పేపర్ ఇచ్చారనే పేరుతో విద్యార్థులు బయటకు వస్తే పరీక్ష ఆలస్యంగా జరిగిందనే కారణంగా గ్రేస్ టైమ్ అంటూ మార్కులు ఇచ్చారని, గుజరాత్‌లో పేపర్‌ను రూ.10లక్షలకు అమ్ము కున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ నిర్లక్ష్యం.. తప్పులకు విద్యార్థులను శిక్షించడం తగదన్నారు. గ్రేస్ మార్కులు పొందిన 1563 మంది విద్యార్థుల మార్కులు రద్దు చేసి వారికి మాత్రమే రీ-ఎగ్జామ్ నిర్వహిస్తామని సుప్రీంకోర్టుకు చెప్పడం అంటే తప్పించుకోవడమేనన్నారు. అవకతవకలకు పాల్పడిన, పేపర్ అమ్ముకు న్న ఎన్‌టీఏ చైర్మెన్, డైరెక్టర్ల పాత్రపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టీఏను రద్దు చేసి తిరిగి ఆయా రాష్ట్రాలు పరీక్ష నిర్వహించుకునే వెసులుబాటు ఇవ్వాలని కోరారు. కేంద్ర మంత్రులు దీనిపై స్పందిం చడం లేదని, పరీక్షా పే చర్చ అనే మోడీ.. పరీక్షలు, పేపర్ లీకేజీలపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. స్వయంగా విద్యాశాఖ మంత్రే రెండుచోట్ల అవకతవకలు జరిగాయని ఒప్పుకున్న తర్వాత ప్రధాని మౌనం పాటించడం వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న రాజకీయ పాత్రపైనా.. బీజేపీ నాయకులకు చెందిన కన్సల్టెన్సీ యాజమాన్యాలపైనా విచారణ జరిపి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఈ సమస్యపై మాట్లాడకుంటే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజరును ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిం చారు. స్టూడెంట్ మార్చ్‌లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఆజాద్, వీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్, పీడీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పరుశురాం, మహేష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ప్రదీప్, విద్యార్థి నేతలు ఎస్.రజనీకాంత్, ఎం.మమత, డి.కిరణ్, కె.అశోక్ రెడ్డి, బి.శంకర్, లెనిన్, రమ్య, ప్రణరు,(ఎస్ఎఫ్ఐ), చందన రెడ్డి, విష్ణు, అభిషేక్, ముజ్జు(ఎన్ఎస్‌యూఐ), మణికంఠ రెడ్డి, గ్యార నరేష్, రఘురాం, సత్య, క్రాంతి, పార్థు, నజీర్(ఏఐఎస్ఎఫ్), పెద్దింటి రామకృష్ణ, అనిల్(పీడీఎస్‌యూ), గడ్డం శ్యామ్(పీడీఎస్‌యూ), ఎం.డి.జావేద్, హస్మిబాబు(డీవైఎఫ్ఐ), శ్రీనివాస్, సత్య,(ఏఐవైఎఫ్), కిషన్(పీ.వై.ఎల్.), యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఆ వైకుంఠ ధామం..ఊరికి ఆమడ దూరం..

- లక్షలు వెచ్చించినా నిరుపయోగం
- ఐదేళ్లుగా అంతిమ సంస్కారాలు నిర్వహించని వైనం
- నిర్లక్ష్యపు నీడలో జైతపూర్ వైకుంఠ ధామం
- దూరంగా ఉండడంతో వినియోగంలో లేని దుస్థితి
- రోడ్డు ప్రక్కనే దహన సంస్కారాల నిర్వహణ..




3లో..

## ఢిల్లీలో రెడ్ అలర్ట్

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీతోపాటు సరిహద్దు రాష్ట్రాలు హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో వడగాల్పులు బలంగా వీస్తున్నాయి. వీటి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం జారీ చేసిన రెడ్ అలర్ట్‌ను బుధవారం వరకు పొడిగిస్తున్నట్టు భారత వాతావరణం విభాగం మంగళవారం వెల్లడించింది. ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇక గౌహతిలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోందని, సిక్కింలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగి పడడమే కాకుండా భారీ వరదలు సైతం పోటెత్తాయని వివరించింది. ఈ నేపథ్యంలో ఒకరు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారని భారత వాతావరణ విభాగం తెలిపింది. దేశం లోని వాయువ్య ప్రాంతం లదాఖ్ నుంచి ఝార్ఖండ్ వరకు వేడి గాలులు వీస్తాయని పేర్కొంది. వచ్చే 24 గంటలు, ఉష్ణోగ్రతల్లో మార్పు వచ్చే అవకాశమే లేదని తెలిపింది. మహా అయితే 2 డిగ్రీల సెల్సియస్ తగ్గే అవకాశం ఉందని చెప్పింది. అత్యధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని, అవి మూడు రోజుల పాటు కొనసాగుతాయని భారత వాతావరణ విభాగం వివరించింది.


## తలపై 15 సార్లు సుత్తితో కొట్టి దారుణ హత్య

### ముంబైలో నడిరోడ్డుపై మాజీ ప్రేయసిని హతమార్చిన ప్రియుడు

ముంబై : ఆర్థిక రాజధాని ముంబైలో నడిరోడ్డుపై దారుణం చోటుచేసుకుంది. 20 ఏళ్ల రోహిత్ యాదవ్ అనే ఓ యువకుడు అందరూ చూస్తుండగానే తన మాజీ ప్రియురాలు ఆర్తి యాదవ్‌ను విచక్షణా రహితంగా సుత్తితో కొట్టి హతమార్చాడు. మంగళవారంనాడు ఉదయాన్నే ఆఫీసుకు కిక్కిరిసిన జనం నడుమ రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న ఆర్తిని వెనకి నుంచి వచ్చిన రోహిత్ ఆమె తలపై గట్టిగా కొట్టాడు. దీంతో కింద పడిపోయిన ఆర్తి తలపై ఆమె శరీరం చలనం కోల్పోయే వరకు కనీసం 15 సార్లు అతి క్రూరంగా కొట్టి చంపాడు.అనంతరం ఆమె వైపు చూస్తూ 'నన్ను ఎందుకిలా చేశావ్.. నన్ను ఎందుకిలా చేశావ్' అని హిందీలో గట్టిగా అరుస్తూ చుట్టు పక్కల వారిని భయభ్రాంతులకు గురి చేశాడు. ఆర్తిని కొడుతుండగా జనంలోని ఓ యువకుడు అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే అతన్ని సుత్తితో బెదిరించాడు. అనంతరం ఆర్తి మృతదేహం చుట్టూ అరుస్తూ తిరిగి సుత్తి కిందపడేసి వెళ్లిపోయాడు. అనంతరం పోలీసులు రోహిత్ యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ

## 30 నుంచి మళ్లీ 'మన్‌కీబాత్' ప్రారంభం

**న్యూఢిల్లీ:** ఈనెల 30 నుంచి మళ్లీ మొదలు కానున్న మన్‌కీబాత్ రేడియో ప్రసంగానికి ప్రజలు తమ ఆలోచనలు, సూచనలు పంచుకోవాలని ప్రధాని మోడీ మంగళవారం ప్రజలకు పిలుపునిచ్చారు. 30న 111 వ ఎపిసోడ్‌తో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. "సార్వత్రిక ఎన్నికల కారణంగా ఈ కార్యక్రమం కొన్ని నెలల పాటు తాత్కాలికంగా వాయిదా పడిందని, మళ్లీ ప్రారంభం కానుందని చెప్పడం సంతోషంగా ఉందని ప్రధాని తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. %ఎవ్త్రశీజ% ఓపెన్ ఫోరమ్, %ఝఎశీ% యాప్ లేదా 1800 11 7800 ఫోన్ నెంబర్ ద్వారా పౌరులు తమ అభిప్రాయాలను పంచుకోవాలి" అని ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ సూచించారు. ప్రతినెల చివరి ఆదివారంలో వచ్చే మన్‌కీబాత్ ..110వ ఎపిసోడ్ ఈ ఏడాది ఫిబ్రవరి 25న ప్రసారం అయ్యింది. ప్రధాని మోడీ మాట్లాడుతూ.. తొలిసారి ఓటు హక్కు పొందిన యువతీ యువకులు పెద్ద సంఖ్యలో



సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తదుపరి ఎపిసోడ్‌ను ఉ దేశిస్తూ 111 సంఖ్యకు ఎంతో విశిష్టత ఉందన్నారు. ఆ తరువాత ఎన్నికల కోడ్ అమలు లోకి రావడంతో ఆ కార్యక్రమానికి మూడు నెలలకు పైగా బ్రేక్ పడింది. మూడోసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోడీ,, తొలి ప్రసంగంలో ఏ అంశాలు పంచుకుంటారనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## పదవి విరమణ పొందిన యాదయ్య సార్ కి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ప్రధానోపాధ్యాయులు బాలగోని యాదయ్య గౌడ్ పదవి కాలం ముగిసినందున ప్రైవేటు ఉపాధ్యాయులు మంగళవారం రోజున ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి ప్రధానోపాధ్యాయులుగా ఇన్ని ఏండ్ల నుండి విద్యార్థులకు బోధనలు వివిధ వాటి గురించి మాట్లాడు కోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు అల్తాఫ్, అజహర్ పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్

సంస్థాన్ నారాయణ పురం మండలం 5 దోనలతండా కు చెందిన ముగ్గురు అనాథ పిల్లలకు నారాయణ పురం తాసిల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో 7500 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ విరాళాలు హైదరాబాదులో నివాసం ఉండే రమణ (మన్నె నర్సింహారెడ్డి ద్వారా)5000 రూపాయలు గుడిమల్కాపూర్ వాసులు మన్నె రవీందర్ రెడ్డి ఫ్యామిలీ 2500 అందజేయడం జరిగింది. అనాథ పిల్లలను ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే నరసింహ రెడ్డి, నారాయణ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, మన్నె రవీందర్ రెడ్డి, మన్నే సులోచన రెడ్డి,మన్నె ప్రమోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సత్య దేవ సమేత అయ్యప్ప స్వామి 9వ బ్రహ్మోత్సవాలు

**గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు**



టైమ్స్ అఫ్ వార్త - చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సమేత అయ్యప్ప స్వామి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం గణపతి పూజ మరియు ధ్వజారోహణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు- సంధ్య దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ శైలజ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,బొడిగె బాలకృష్ణ తాడూరి పరమేష్, మరియు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉడుగు రమేష్, అంతటి రాము, శంకర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు నిర్వహించిన కైసర్





టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ఈరోజు స్థానిక ఈద్గా లో ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు మండల స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ జగన్ హాజరై ముస్లీం సోదరుల కు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మహ్మద్ రజాక్,ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్,ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ మహ్మద్ జానీ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు ఖాలెక్ మహ్మద్ ఉస్మాన్, ఎజాస్,కరీం,కాసిం,అహ్మద్,సలీం,భువనగిరి ఫెరోజ్ భాయ్ ,ఆదిల్,అఖిల్ పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల స్టూడెంట్ మార్చ్ ను విజయవంతం చేయాలి

**విద్యార్థి సంఘాల నాయకుల పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎన్ ఎస్ యు ఐ,ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,పిడిఎస్యు, ఏఐపిఎస్యు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 19న నిర్వహించే స్టూడెంట్ మార్చ్ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నీట్ కి వ్యతిరేకంగా నిరసన చేపడుతున్నాం అని అన్నారు. అదే విధంగా నీట్ విద్యార్థులంతా కలసి ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని,ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు,విద్యార్థి తల్లి దండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం,మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్ని స్తుందన్నారు. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఎన్టిఏ గ్రేస్ మార్క్ కలిపాము అని అనడం హాస్యాస్పదం అని,వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోనీ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై,పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని అన్నారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచ కొండ విఘ్నేశ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్, విద్యార్థి సంఘాల నాయకుడు గణేష్, ఏఐపీఎస్యు సందీప్, శివాజి సతీష్,చింటు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.19,500లకు పెంచాలి

**20న జరిగే కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయాలి**

**బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్ జువాన్లకు 2021 పీఆర్సీ ప్రకారం కనీస వేతనం రూ.19,500 అమలు చేయాలని, కార్మికులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కనీస వేతనం రూ. 19500 అమలు కోసం తీర్మానం చేయాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దండు నీతు కిరణ్ కు బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రకటించిన పీఆర్సీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్ జువాన్లకు కనీస వేతనం రూ.19,500 ఇస్తే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కార్మిక శాఖ అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దండు నీతు కిరణ్ ను కలిసి ఈనెల 20న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కనీస వేతనం రూ.19,500 అమలు చేయాలని, 2021 నుంచి ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు. కార్మికుల కనీస వేతన సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మె నోటీసు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టియు నగర అధ్యక్షుడు తిట్టే రాజు, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు జి. యాదయ్య, నగర నాయకులు కె. సహదేవ్, రాజులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటి స్థాయిలో ఇటీవల న్యూరో సేవలు

**ఇకనుంచి యూరోలాజి మూత్రపిండ సంబంధిత చికిత్సలు అందుబాటులో**

**వివరాలు వెల్లడించిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇదివరకు సూపర్ స్పెషాలిటీ స్థాయిలో నరాల సంబంధిత న్యూరో వైద్య సేవలు నిర్వహిస్తుండగా తాజాగా మూత్రపిండ సంబంధిత యూరాలజీ సేవలు అందుబాటులోకి తెచ్చారు. జిజిహెచ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ మాట్లాడుతూ.. ఈ ఆస్పత్రిలో ఇటీవల న్యూరో సర్జరీ సేవలు ప్రారంభించామని, ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ సేవలలో భాగంగా యూరోలాజి సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల జరిపిన నియామకాలలో జిజిహెచ్ కి యూరోలాజి విభాగానికి చెందిన డాక్టర్ శబరినాథ్ రావడం, ఇలాంటి శస్త్ర చికిత్స లను చేయడం చాల సంతోషకరం అని తెలిపారు. జిజిహెచ్ లో ఈ వారంలో షైక్ జాని, రవి అనే ఇద్దరికీ మూత్రాశయంలో ఉన్న రాళ్లను శస్త్ర చికిత్స ద్వారా తొలగించడం జరిగిందన్నారు. ఈ శస్త్ర చికిత్సలను డాక్టర్ శబరినాథ్ యురోలోజి శస్త్ర చికిత్స నిపుణుల ఆధ్వర్యంలో చేసినట్లు వివరించారు. అంతే కాకుండా మూత్రపిండాలకు మిగతా చికిత్సలను సైతం అన్ని సమకూర్చుకొని త్వరలో చేస్తామని తెలిపారు. నిజామాబాదు వాస్తవ్యులు ఎవరైనా మూత్రాశయంలో రాళ్లతో ఇబ్బంది పడుతున్నట్లయితే జిజి హెచ్ లో సంప్రదిచాగలరని సూచించారు. ఈ శస్త్ర చికిత్స చేయించుకున్న ఇద్దరు పేషెంట్లు ఆసుపత్రికి వచ్చి ఇక్కడ సేవలు బాగున్నాయని, ఈ శస్త్ర చికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రిలో సుమారు 1 లక్ష రూపాయల ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని మాకు ఇక్కడ ఉచితంగా నిర్వహించిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ కు, ఇతర వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నేడే బాన్సువాడ మున్సిపల్ సాధారణ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు బాన్సువాడ మున్సిపల్ సాధారణ సమావేశం ఏర్పాటు చేసినట్లు బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లతోపాటు సిబ్బంది, అధికారులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## కార్మికుని కుటుంబాన్ని ఆదుకున్న శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్...

**ఆపదలో కార్మికులకు ఎక్కడైనా ఎప్పుడైనా అండగా ఉంటా..రవిసింగ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఎక్కడ కార్మికులకు అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేలా చూసే బి.ఆర్.ఎస్.కె.వి రాష్ట్రకార్మిక నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ మరోసారి ఓ కార్మికుని కుటుంబానికి అండగా నిలిచారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ కలకల్ లో ఉన్న మహాలక్ష్మి ప్రైవేట్ లిమిటెడ్ (ఎం.పి.ఎల్) కంపెనీలో ఒరిస్సా బలాసూర్ కు చెందిన అజయ్ కుమార్ రావత్ ప్రమాదవశాత్తు మరణించాడు కంపెనీ యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పందించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర కార్మిక నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన రవి సింగ్ సదరు యాజమాన్యంతో మాట్లాడి, వారి కుటుంబానికి కంపెనీ యాజమాన్యం నుండి 7,50,000 లు వచ్చేలా చేశారు. రాష్ట్ర కార్మిక నాయకులు 7,50,000 చెక్కును వారి కార్యాలయంలో కార్మికుడి భార్య గీతాంజలి కి వారి కుటుంబ సభ్యులు సిద్దేశ్వర్ , తదితరుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా రవి సింగ్ మాట్లాడుతూ కార్మికులకు ఎక్కడైనా ఎప్పుడైనా అండగా ఉంటానని, న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేసారు...

## దేశ భవిష్యత్ ను మార్చేది కమ్యూనిస్తులే కొలిశెట్టి



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె దేశ భవిష్యత్ ను మార్చేది కమ్యూనిస్తులేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు అన్నారు మంగళ వారం మండల పరిధిలోని బుర్క చర్ల గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత ఉన్నంత కాలం కమ్యూనిజం అజెయం గా నిలుస్తుందనీ అన్నారు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం. అనేక హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ ను ఓడించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి. ఐదు నెలలు నడుస్తున్న. ఇచ్చిన ఆరు హామీలలో కేవలం రెండు హామీలు మాత్రమే అమలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ తక్షణమే ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలనిడిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు పేరెల్లి ఈదయ్య శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, కొండా రాములు, నాగం మల్లయ్య, బూడిద లింగయ్య, జంపాల స్వరాజ్యం, ఎర్రబోయిన మాల్సూర్, వెలుగు మధు చేగువేరా, కొండ భాస్కర్ దోసపాటి శ్రీను, పళ్ళ మరియమ్మ, వాడగల సామ్రాజ్యం, జెర్రిపోతుల లక్ష్మమ్మ, రామచంద్రు, జాన్ వెస్లీ, బోడపట్ల హుస్సేన్తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
19-06-2023


# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ వెంటనే చేయాలి

**ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల నియంత్రణ చేయాలి,కామన్ ఫీజ్ విధానం తీసుకురావాలి**

**ఏఐఎస్బి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్**

**ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:
ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ ఆధ్వర్యంలో బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మంగళవారం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్బి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జేవారే రాహుల్ మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైన,విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం విఫలమైనది.ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలలో, కళాశాలలలో ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. తక్షణమే ప్రభుత్వం ఫీజులను నియంత్రించాలి. కామన్ ఫీజ్ విధానం తీసుకురావాలి.దాదాపు గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థుల యొక్క ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయి.దీని వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.విద్యకు దూరమైయ్యే పరిస్థితి నెలకొంటున్నది. అదేవిధంగా రాష్ట్రం లో సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు చాలా చోట్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.దీనివల్ల సౌకర్యాలు కరువై విద్యార్థులు ఇబ్బందులను ఎదు ర్కొకొంటున్నారు. కావున తక్షణమే సంక్షేమ హాస్టళ్లకు సొంత భావనలు నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన డీఎస్సీ 11062 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ప్రమోషన్లు ఇవ్వగా మిగిలిన పోస్టులు (6000లకు పైగా) కూడా ఈ నోటిఫికేషన్‌కి కలిపి మెగా డీఎస్సీ అని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. అలాగే కొత్తగా టెట్ క్వాలిఫై అవుతున్న విద్యా ర్థులకు డిఎస్సి కి సన్నద్ధం కావడానికి తగిన సమయం ఇవ్వ వల సిందిగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరంగాపూర్ రవీందర్ గౌడ్ తో పాటు నాయకులు ఎన్. బాలరాజ్,జి.లింగం,చరణ్,సాయినాథ్,శివకుమార్, తదితరులు, పాల్గొన్నారు.

## రామోజీరావుకి ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం
సంస్థాన్ నారాయణపురం ఈనాడు గ్రూప్స్ సంస్థల అధినేత,పద్మభూషణ్ శ్రీ కి"శే"చెరుకూరి రామోజీ రావు సంతాప సభా ఆ సంస్థ లో పని చేసిన మాజీ ఉద్యోగుల ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణ పూర్ మండల కేంద్రం లో నిర్వహించి వారి చిత్రా పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి ఆత్మకి శాంతి కలగాలని 2నిమిషాలు మౌనం పాటించి శ్రదంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో టి వి999 రిపోర్టర్ కొత్త బాల రాజు గౌడ్,చిలుకూరి శ్రీనివాస్, పందుల రాజు గౌడ్,ఐతగొని సుభాష్,బద్దుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో నేడు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నేడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుంది. మధ్యాహ్నం 2:00 గంటలకు ఇబ్రహీంపట్నం మండలం పరిధి లోని చర్ల పటేల్ గూడ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు ను ప్రారంభిస్తారు.అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు యాచారం మండలం మంతన్ గౌరల్లి గ్రామంలో,మధ్యాహ్నం 3:30 గంటలకు కేసి తండా గ్రామంలో,సాయంత్రం 4:00 గంటలకు నల్లవెల్లి గ్రామంలో సాయంత్రం 5:00 గంటలకు చింతపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొంటారు.

# ఎంపీని కలిసిన కాటేపల్లి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:
బాన్సువాడ డివిజన్ పరిధిలోని పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టినాయకులు మంగళవారం ఎంపీ సురేష్ శెట్కార్ ను నారాయణఖేడ్ లోని ఆయన స్వగృహంలో మంగళవారం కలిశారు.అందరూ కలిసి ఎంపీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాటేపల్లి గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. పెద్ద కొడప్ గల్ మండలంలోనే కాటేపల్లి గ్రామం నుండి అధిక మెజార్టీ ఇచ్చారనిఎంపిప్రశంసించారు.జుక్కల్ ఎమ్మె ల్యే తోట లక్ష్మీ కాంతారావు తో కలిసి కాటేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఎంపి హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాటే పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహిద్దిన్,నాయకులు మల్లప్ప పటేల్,మొగులాగౌడ్,గంగగౌడ్, విఠల్,క్రాంతికుమార్,హన్మాండ్లు,సాయులు, రవి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.కోటగిరి మండల కేంద్రంలో...బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ని జిల్లా మైనార్టీ కార్యదర్శి వహీద్ హుస్సేన్ నివాసంలో మంగళవారం ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. విలేకరుల సమావేశ ముఖ్య ఉద్దేశం బాన్సువాడ శాసనసభ్యులు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నా యి. దానిని మేము కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నా పోచారం శ్రీనివాస్ రెడ్డి కి ఏ ఉద్దేశం లేకపోతే ఆయన ఎందుకు ఖండిస్తాలేరని సవాల్ చేస్తా ఉన్నాము



.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి వహీద్ హుస్సేన్ .మండల ఉపాధ్యక్షులు ఖాదర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్ . టౌన్ సెక్రటరి యా యా ఖాన్. విలేజ్మైనార్టీ ప్రసిడెంట్ అయ్యోబ్. యూత్ లీడర్ జుబెర్ ఖాన్. హైమధ్. మౌలానా. సయ్యద్. అబ్జల్. పాల్గొన్నారు.

## రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్
భిక్కనూరు మండల కేంద్రంలోని హరిజనవాడలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో శివప్రసాద్ కు మంగళవారం సమాచార హక్కు చట్టం జిల్లా ప్రతినిధి గంగుల రవీందర్ వినతి పత్రం సమర్పించారు. హ ర్జునవాడ ప్రజలు రేషన్ షాపు కోసం కిలోమీటర్ నడవాల్సి వస్తుందని, సుమారు 1200 వందల జనాభా ఉందని, వెంటనే రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోన్యాయ విద్యార్థి గోసు రమేష్, రాజు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన కల్పన



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్
మండలంలోని రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన కల్పన ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. మండల కేంద్రంలో గల అహ్మద్ బిఈడి కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. ఆమె ఎన్విరాన్మెంటల్ పరిశోధనలు చెయ్యగా సన్రైజ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

## పభుత్వ సలహాదారునికి బక్రీద్ శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త బిక్కనూర్
భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ కి బక్రీద్ సందర్భంగా పుష్పగుచ్చమిచ్చి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టెంట్ హౌస్ స్వామి, నాయకులు వడ్ల శ్రీనివాస్, నట్టలింగం, మంగలి నరసింహులు మంగలి బాబు పాల్గొన్నారు.

## రాహుల్‌పై పరువునష్టం కేసు విచారణ వాయిదా

సుల్తాన్‌పూర్: కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై దాఖలైన పరవునష్టం కేసులో న్యాయమూర్తి సెలవులో ఉన్న కారణంగా విచారణను జూన్ 26వ తేదీకి వాయిదా పడింది. అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ రాహుల్ గాంధీపై ఇక్కడి ఎంపి/ఎమ్మెల్యే కోర్టులో పరువునష్టం కేసు దాఖలైంది. బిజెపి నాయకుడు విజయ్ మిశ్రా రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేశారు. మంగళవారం ఈ కేసు విచారణ జరగవలసి ఉండగా న్యాయమూర్తి సెలవులో ఉన్న కారణంగా విచారణ జూన్ 26వ తేదీకి వాయిదాపడినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది సంతోష్ కుమార్ పాండే తెలిపారు. సంబంధిత కోర్టు న్యాయమూర్తి శుభం వర్మ జూన్ 7న ఈ కేసు విచారణను జూన్ 18వ తేదీకి వాయిదా వేశారు.

# ఆ వైకుంఠ ధామం..ఊరికి ఆమడ దూరం..






**లక్షలు వెచ్చించినా నిరుపయోగం....**

**ఐదేళ్లుగా అంతిమ సంస్కారాలు నిర్వహించని వైనం....**

**నిర్లక్ష్యపు నీడలో జైతపూర్ వైకుంఠ ధామం....**

**దూరంగా ఉండడంతో వినియోగంలో లేని దుస్థితి...**

**రోడ్డు ప్రక్కనే దహన సంస్కారాల నిర్వహణ.....**

**అసాంఘీక కార్యకలాపాలకు, రైతులకు స్టోర్ రూంకు అడ్డా.....**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి
అధికారులు, గ్రామ పాలకుల నిర్లక్ష్యంతో ఆ నిధులన్నీ వృధా అయ్యాయి. ముందుచూపు లేకుండా నిర్మించిన వైకుంఠధామంను గ్రామస్తులు ఉపయోగించుకోలేని దుస్థితి.ఓ దాత ఇచ్చిన స్థలంలో వైకుంఠధామం నిర్మించి ఐదు సంవత్సరాలవుతుంది. కాని గ్రామంలో చనిపోయిన వారిలో కనీసం ఒక్క వ్యక్తి దహనసంస్కారం కూడా ఈ వైకుంఠధామంలో జరగలేదంటే అతిశయోక్తి కాదేమో... ఈ వైకుంఠధామంలో దహన సంస్కారాలకు గ్రామస్తులు ఇష్టపడడం లేదు.అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం రోడ్డు ప్రక్కన దహన సంస్కారాలు నిర్వహించేందుకు గ్రామస్తులు మొగ్గు చూపుతున్నారు తప్ప వైకుంఠ ధామంలో మాత్రం నిర్వహించం అంటున్నారు.దీంతో ఈ గ్రామంలో ప్రభుత్వం దాదాపు 12లక్షల 60వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామం ఐదేళ్లుగా నిరుపయోగంగా మారి ఆలనా పాలన లేక శిథిలావస్థకు చేరింది. అంతేగాక ఊరికి ఆమడ దూరంలో ఉండడంతో ఈ స్థలం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగానే కాకుండా కొంత మంది రైతులకు స్టోర్ రూంగా మారింది. ఇది ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామ వైకుంఠధామం పై టైమ్స్ ఆఫ్ వార్త గ్రౌండ్ రిపోర్ట్.... జైతాపూర్ గ్రామంలో గ్రామస్తుల సౌకర్యార్ధం 2019లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు దాదాపు 12 లక్షల 60వేలు రూపాయలు వెచ్చించి వైకుంఠధామం నిర్మించారు. ఈ వైకుంఠధామం గ్రామంలోని స్మశాన వాటికలో కాకుండా ఊరికి దాదాపు కిలోమీటర్ పైగా దూరంలో ఓ దాత ఇచ్చిన స్థలంలో దీన్ని నిర్మించారు. ఇందులో అసంపూర్తి పనులు, శిథిలమవుతున్న ఫ్లాట్ ఫారాలు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి.ఇదిలావుండగా ఈ వైకుంఠ దామంలో చనిపోయిన వారి దహన సంస్కారాలు నిర్వహించడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. గ్రామంలో ఎవరు చనిపోయినా గ్రామ సమీపంలోని వాగు ఒడ్డున, రోడ్డు ప్రక్క నే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. అంత్య క్రియలు మరో స్మశాన వాటికలో చేస్తున్నారు. గ్రామంలో ఓ సామాజిక వర్గం వారు వారే ఓ స్వంతంగా కొంత స్తలాన్ని కొనుగోలు చేసి దానిని తమ వర్గం వారికి స్మశాన వాటికకగా మార్చు కొని ఆ సామాజిక వర్గం అందులోనే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో అందరికి దహనసంస్కారాలు చేసే ఆచారం లేదు స్తానికులైన కొంత మంది మాత్రమే దహన సంస్కారాలు చేస్తారు. వీరు ప్రభుత్వం నిర్మించిన వైకుంఠదామంలో దహన సంస్కారాలు చేయకుండా వాగు ఒడ్డున రోడ్డు ప్రక్క దహన సంస్కారాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ గ్రామంలో చనిపోయిన వారిని కొంత మంది పూడ్చుడం, కొంతమంది స్వంతంగా ఏర్పాటు చేసుకున్న స్మశాన వాటికలో దహనం చేయడం , మరికొంత మంది వాగు ఒడ్డున దహన సంస్కారాలు చేయడం కొనసాగుతుంది. దీంతో లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠదామంలో దహన సంస్కారాలు లేక ఐదేళ్లుగా నిరుపయోగంగా మారింది. ఆలనా పాలనా లేక శిథిలావస్థకు చేరి దహన సంస్కారాల కోసం నిర్మించిన ప్లాట్ ఫారాలు సైతం పగుళ్లు వచ్చి శిథిలమవుతున్నాయి. వైకుంఠదామంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. వాటర్ పైప్ లైన్ సైతం ధ్వంసమైంది. పిచ్చి మొక్కలు ముళ్ల పొదలతో వైకుంఠదామం దర్శనమిస్తుంది. ఆలనా పాలనా లేక పోవడంతో ఈ వైకుంఠదామం అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇందులో నిర్మించిన గదులు కొంత మంది రైతులకు స్టోర్ రూంగా మారాయి. వైకుంఠధామంను ఈ గ్రామస్తులు ఉపయోగించుకోలేక పోవడానికి రెండు కారణాలు వున్నట్టుగా తెలుస్తుంది. ఈ వైకుంఠదామం ఊరికి పై బాగంలో వుండడం మూలంగా చనిపోయిన వారిని ఊరి పై బాగంలో దహనం చేయకూడదని కొందరి వాదన. ఇది ఊరికి చాలా దూరంలో వుండడం మూలంగా దహన సంస్కారాలకు అక్కడివరకు వెల్లడం లేదని మరి కొందరి వాదన. కిలోమీటర్ పైగా దూరం శవాలను మోయలేమని, వాహనంలో మృతదేహాలను తరలిద్దామన్నా రోడ్డు మార్గం సరిగా లేదని మరికొంత మంది చెపుతున్నారు. ఏది ఏమైనా ఈ గ్రామస్తుల కోసం 12లక్షల60 వేల నిధులు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామం వృదాగా మారింది.ఈ విషయం అధికారుల దృష్టికి వచ్చినా వైకుంఠదామం ఉపయోగంలోకి తెచ్చేలా గ్రామస్తులను చైతన్య పరిచేలా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఆరుబయట దహన సంస్కారాలు జరుగుతున్నా పట్టించు కోవడం లేదు. ఇలాంటి పరిస్థితి తెలంగాణలో ఈ ఒక్క గ్రామంలోనే ఉందనిపిస్తుంది. రాష్ట్రంలో ఈ తరహా వైకుంఠధామం మరెక్కడా కనిపించదేమో రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో వైకుంఠదామాలు నందనవనంగా విరాజిల్లుతుంటే ఈ గ్రామంలో మాత్రం చిట్టడవిని తలపిస్తుంది. ప్రతీ గ్రామంలో వైకుంఠదామాల నిర్వహణ గ్రామ పంచాయతీ వారు చూసుకుంటుంటే ఈ గ్రామంలో మాత్రం వైకుంఠదామం గురించి గ్రామ పంచాయతీ వారు తమకేమీ పట్టనట్టు వ్యవహ రిస్తున్నారు.జిల్లాస్థాయి ఉన్నతాధికారులు ఈ వైకుంఠదామంపై దృష్టి సారించి గ్రామప్రజలు దీన్ని ఉపయోగించు కొనేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆరేళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

**ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలి : సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా వారికి మాత్రం రక్షణ లేకుండాపోతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, ఐద్వా మండల కార్యదర్శి వి. కరుణ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో 6 సంవత్సరాల బాలికపై. అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లు డ్రైవర్ బలరాం తల్లితో పాటు నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను ఎత్తుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడి హతమార్చాడు. ఆ మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, చట్టాలపై భయం ఉంటేనే వేధింపులకు కళ్లెం వేయగలమని అశ్లీలసైట్లు, వీడియోలతో యువతహెచ్చు అలవాట్లకు పాల్పడుతున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్పందించి ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తిక్, ఐద్వా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సుగుణ, సీఐటీయూ నాయకులు పి.శంకర్, సతీష్, అనిత, మౌనిక, కవిత, దీప్తి, రాజు, మల్లేష్, మాధవి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.







## నులిపురుగు నివారణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా ఉప వైద్యాధికారిణి విద్య కోరారు. మంగళవారం స్థానిక వైద్యురాలు సమతతో కలిసి జిల్లా ఉప వైద్యాధికారిణి విద్య పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి ని కలిసి జూన్ 20న నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం గురించి వివరించారు. ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రలను ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు ఇవ్వబడుతుందన్నారు. అంగన్వాడీల నుండి మొదలుకొని కళాశాల విద్యార్థుల వరకు అందించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లల ఎదుగుదల లోపానికి, రక్తహీనతకు కారణమైన నులిపురుగుల నివారణ కోసం ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల పిల్లలకి సగం మాత్ర, ఆ పైబడిన వారికి ఒక మాత్ర ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు సహకరించాల్సిందిగా ఆర్డీవో సూచించినట్లు పేర్కొన్నారు.

## ఈనెల 25న మున్సిపల్ కార్యాలయంలో వారాంతపు సంత వేలం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 25న వారాంతపు సంత వేలం నిర్వహించనున్నట్లు బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. 2024 25 సంవత్సరానికి వారాంతపు సంత, మేకల సంత, పశువుల సంత బహిరంగ వేలంలో పాల్గొనదలుచుకునేవారు మున్సిపల్ కార్యాలయం పని వేళ లో సంప్రదించి నియమ నిబంధనలు అనుసరించి పాల్గొనాలని వారు పేర్కొన్నారు

## కాలనీవాసులతో కలసి జలమండలి జిఎం కు వినతిపత్రం అందచేసిన కార్పొరేటర్ కళ్లెం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ మంచి నీటి పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారని,వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం బ్లడ్ బ్యాంక్ కాలనీ వాసులతో కలసి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు గలయ్య గౌడ్,జంగారెడ్డి,మురళీధర్ రెడ్డి,నర్సింహా రెడ్డి,బాబుల్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో వృద్ధుకి గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మండలంలోని మల్లు పల్లి తండాలో ఓ వృద్ధుడి పై వీధి కుక్కలు దాడి చేశాయి. తాండకుచెందిన షేక్ చిన్న మదర్ తన ఇంటి నుంచి మంగళవారం వ్యవసాయ భావివద్దకు నడుచుకుంటూ వెళుతుండగా ఒక్కసారిగా కుక్కలు ఆయనపై దాడి చేశాయి. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన అతడిని స్థానికులు గ్రామంలోని ఓ ఆర్ ఎం పి వద్దకు తీసుకువెళ్లి చికిత్స చేయించారు. గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## కొండెక్కిన టమాటా..గాటేక్కిస్తున్న మిర్చీ..కంటనీరు పెట్టిస్తున్న ఉల్లి

**నెలరోజుల్లో అనూహ్యంగా పెరిగిన ధరలు....**


**మేలో కిలో టమాటా రూ. 16-30లు.. ప్రస్తుతం రూ.80-100...**

**గత నెలలో కిలో ఉల్లి రూ.22-30.. ఇప్పుడు రూ.40-50లు...**

**వంగ, బెండ, బీర తదితర కూరలు సైతం కిలో రూ.60పైనే**

**క్యారెట్ రూ.60, మిర్చి రూ.70, అల్లం, వెల్లుల్లి రూ.150 పైమాటే....**

**గతేడాది ఇదే రోజులతో పోలిస్తే ఇప్పుడు భారీ వ్యత్యాసం**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కూరగాయల ధరలు కొండెక్కాయి. కేవలం నెలరోజుల వ్యవధిలోనే టమాటా మూడురెట్లు పెరగగా, మిగిలిన వాటి ధరలు 30-50 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం టమాటా కిలో రూ.80 నుండి రూ.100కు పైగా పలుకుతుండగా, మిర్చి ధర సెంచరీ వైపు పరుగులు తీస్తోంది. అలాగే, అల్లం, వెల్లుల్లి డబుల్ సెంచరీ దాటాయి. ఇక అందరూ ఎక్కువగా వినియోగించే వంకాయ, బెండ, బీర వంటి సాధారణ కూరగాయల ధరలు సైతం బహిరంగ మార్కెట్లో కిలో రూ.70కు పైగా పలుకుతుండడం ఆందోళన కల్గిస్తోంది. చివరికి ఆకుకూరల ధరలు సైతం అనూహ్యంగా పెరుగుతున్నాయి. అనూహ్య పెరుగుదలపై వినియోగదారుల ఆందోళన...నిజానికి.. ఎన్నికలకు ముందు కిలో రూ.16-28 మధ్య దొరికిన టమాటా ప్రస్తుతం రూ.80-100 మధ్య పలుకుతోంది. కిలో రూ.22-30 మధ్య దొరికిన ఉల్లి సైతం నేడు రూ.40-50 మధ్య పలుకుతోంది. ఎడపల్లి వీక్లి మార్కెట్లో మంగళవారం మంచి రకం కిలో టమాటా కనిష్ట ధర రూ.80 ఉండగా గరిష్టం రూ.100లు పలికింది. రెండో రకం కనిష్టం రూ.50 కాగా, గరిష్టం రూ.60లు చొప్పున ధర పలికింది. వచ్చే నాలుగైదు రోజుల్లో కిలో టమాటా సెంచరీ దాటే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. ఇక బహిరంగ మార్కెట్లో ధరలు ఎలా ఉన్నాయంటే...టమాటా రూ.80-100, మిర్చి 70, బంగాళదుంప 40-50, ఉల్లి 50, వంకాయ 40, బెండ 60, బీర 60-70, కాకర 60-70, క్యారెట్ 60, క్యాబేజి 50, గోరుచిక్కుళ్లు 60, సొర 20, బీట్రూట్ 50, కీరదోస 40, బీన్స్ 160-180, క్యాప్సికం రూ.100 పలుకుతున్నాయి. అంతేకాకుండా అల్లం వెల్లుల్లి ధరలు అమాంతం పెరిగి 150 దాటింది. కానీ,బహిరంగ మార్కెట్లో ఇలా ధరలు పెరుగుతున్నా వారు కరు వయ్యారు. మరోవైపు. గత ఏడాది ఇదే రోజుల్లో ధరలు తక్కువగానే ఉన్నప్పటికీ ఈ నెల రోజుల వ్యవధిలో ఇలా అనూహ్యంగా పెరుగుతుండడంపట్ల వినియోగదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## నిరంతర సమాజ సేవకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబుకు వేద పండితుల అశిర్వచనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హైదరాబాద్ లోని బోడుప్పల్ లో గల నిమిషాంబికా దేవి ఆలయంలో వేదపండితులందరు కలిసి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబుకు ఆశీర్వచనాలు అందించారు. నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అనాధ శవాల అంత్యక్రియలు, అన్నదాన కార్యక్రమం, విధి వంచితులకు సపర్యలు చేయడం వంటి సేవా కార్యక్రమాలు ఎవరు చేయలేని సేవలని అందుకు ఆ అమ్మవారి ఆశిస్సులు ఉండాలని సాయిబాబు సంకల్పం గొప్పదని, అందుకు దైవ సంకల్పం తోడవవ్వాలని, అమ్మవారి అనుగ్రహం ఉండేలా వేద పండితులందరు వేద మంత్రోచ్చారణలతో ఆశిర్వచనం అందించారు. మనశ్శాంతి కోవెల ఆశ్రమ ఏర్పాటుకి అమ్మ వారి అనుగ్రహం తోడవుతుందని వేద పండితులందరు దివించారు. అనంతరం డాక్టర్ మద్దుకూరి సాయిబాబును సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరుతారని వస్తున్న వార్తలను వ్యతిరేకించిన

**కోటగిరి, పొతంకల్, మండల కాంగ్రెస్ నాయకులు...**



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని చెక్ పోస్ట్ వద్ద మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి గ 1983 లో కాంగ్రెస్ లో ఉండి పదవులు అనుభవించి తర్వాత టిడిపి లో చేరి పదవులు ,అధికారం అనుభవించి 2011లో తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరి పదవులు అధికారం అనుభవించి ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు కావడం తో ఈయన కు అధికారం పదవి లేకపోయే సరికి అల్లాడిపోతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఖబడ్దార్. మీరు నియోజకవర్గం లో ఎవ్వరికీ ముందుకు పోనివ్వకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ లోకి రావడానికి అర్హత లేదు, రానివ్వము అని మా మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తల సాక్షిగా చెబుతున్నాను అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ యం పి పి గంధపు పవన్, రామ్ రెడ్డి, డిసిసి డెలిగేట్ హన్మంతు, మాజీ యం పి టి సి హన్మంతు రావ్ యం పి టి సి కేశ వీరేశం , పోతంగల్ గ్రామ అధ్యక్షులు పుల్కంటి సాయిలు, మండల యూత్ అధ్యక్షుడు మన్సూర్, మరియు అన్ని గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తలితండ్రులుజన్మనిస్తే, ఆ జన్మకు సార్థకఇచ్చేది గురువులే

**పాఠ్యపుస్తకాల పంపిణీలో జెడ్పి చైర్మెన్.**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

తలితండ్రులు జన్మనిస్తే ఆ జన్మకు సార్థకనిచ్చేది గురువులేనని, మాక్లూర్ కేంద్రములోగల కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయనులో, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతితిగా విచ్చేసిన జిల్లాపరిషద్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. ప్రభుత్వం ఒక్కో పేద విద్యార్థిమీద లక్షా 25 వేల రూపాయలు కర్చు చేస్తున్నాదని అన్నారు. పెదవిద్యార్థులకొరకే ఈ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలు ఏర్పడ్డాయని అన్నారు. విద్యార్థులు ఏ విషయాల్లో ప్రావీణ్యం ఉంటే, అదే రంగంలో తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు,గురువులు చెప్పినవిధంగాచదివి ఉన్నత స్థాయిలో నిలబడాలని అన్నారు. కార్యక్రమములో వీరితోపాటు ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి, ఎంఈఓ రాజా గంగారెడ్డి, క్లస్టర్ మాక్లూర్ ఉన్నతఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, కేజీవీపి ప్రత్యేక అధికారిని ప్రగతి, ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఘనంగా సన్మానించిన మహాసభ



టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా విజయం సాధించి ఇటీవల పదవి బాధ్యతలను స్వీకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఎద ప్రజల పెన్నిధి,సీనియర్ జర్నలిస్ట్,తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు, న్యాయ వాది మణికొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమములో మహాసభ ఉపాధ్యక్షులు, న్యాయవాది కొండూరు వినోద్ కుమార్,జితేందర్, కార్యదర్శి కొంతం సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు గడేకర్ల సత్యనారాయణ, కాటం సునీల్, పలుగుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టెల సుభాష్,మహాసభ మీడియా కమిటీ కన్వీనర్, కంచుకట్ల ప్రకాష్, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు గంటా శ్రీనివాస్ పాల్గొన్నారు....

## 'నీట్' వివాదంపై సుప్రీం కోర్టు సీరియస్

న్యూఢిల్లీ: వైద్య విద్యా కోర్సు ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీ జరిగాయన్న వార్తలున్నాయి. దీనిపై సుప్రీంకోర్టు మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా దానిని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. "న్యాయంగా వ్యవహరించాలి. తప్పు జరిగితే అంగీకరించాలి. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుంది" అని సుప్రీంకోర్టు , జాతీయ పరీక్ష మండలి( ఎన్ టిఏ)కు తెలిపింది. వైద్య విద్య ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు ఎంత కఠినంగా శ్రమిస్తారో మరచిపోకూడదని పేర్కొంది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన 'నీట్' పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎస్ విఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. సకాలంలో ఎన్ టిఏ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.



## మధు యాష్కి గౌడ్‌ను కలుసుకున్న పలువురు ప్రముఖులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ను మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, ప్రజా గాయకురాలు విమలక్క, కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి కోట నీలిమ మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంటా సుదీర్, నారాయణ గౌడ్, జహీర్ లాల తదితరులు ఉన్నారు.

## మట్టి మాఫియా గ్యాంగ్ .. పత్రికా విలేఖరికి బెదిరింపులు

### బైండోవర్ చేసిన తాసిల్దార్.. మరోసారి జరిగితే రూ.లక్ష జరిమానా

టైమ్స్ఆఫ్ వార్త - పాలేరు



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై తాసిల్దార్ బైండోవర్ కేసు నమోదు చేశారు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన పత్రికా విలేకర్ అక్రమ మట్టి తరలింపు విషయం తెలుసుకొని ఫొటోస్ తీస్తుండగా ఓ ఇద్దరు వ్యక్తులు గుండెబోయిన వీరయ్య, గుండెబోయిన రమేష్ లు మట్టి తోలకాలపై ప్రశ్నించిన పత్రికా విలేకర్ కొలిశెట్టి వేణును బెదిరింపులకు పాల్పడి అసభ్య పదజాలంతో దూషించడంతో తాసిల్దార్ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి వారి ఇరువురుపై బైండోవర్ కేసు నమోదు చేయడంతో పాటు మరోసారి జరుగుతే లక్ష రూపాయల జరిమానా విధిస్తామని చెప్పి కేసు నమోదు చేయడం జరిగింది.

## ఆర్ఆర్ఆర్ కు మాజీ మంత్రి జానారెడ్డి సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త - పాలేరు



సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యుని గా అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన రామ సహాయం రఘురాంరెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో మొదటి అత్యధిక మెజారిటీ తన కుమారుడు రఘువీర్ రెడ్డి కి రాగా, రెండో అత్యధిక మెజారిటీ ఆర్ఆర్ఆర్ కి రావడం గర్వించదగిన విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కుటుంబం ఆర్ఆర్ఆర్ కుటుంబం అని జానారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ , జానా రెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం గ్రామాల్లో పూజలు

### ముఖం చాటేసిన వరుణుడి కోసం ఎదురుచూపులు

### ఎర్రగడ్డ గ్రామంలోని బొడ్రాయికి జలాభిషేకం

టైమ్స్ఆఫ్ వార్త - పాలేరు



రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాల్లో తొలకరి వర్షాలు కురుస్తున్నాయి.రైతులంతా వ్యవసాయ పనుల్లో బీజీ అయిపోయారు.కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం వరుణ దేవుడి కటాక్షం కోసం జనం పూజలు చేస్తున్నారు.ముఖం చాటేసిన వరుణుడి కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.వర్షాలు కురవాలని గ్రామాల్లో పూజలు చేస్తున్నారు. పొలాలను దున్ని విత్తనాలు నాటి తొలకరి వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు వాన దేవుడు కరుణించడం లేదు జూన్ నెలంతా గడిచిపోతుది . అనుకున్న స్థాయిలో వర్షాలు పడడం లేదు.దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.వరుణ దేవుడి రాకకోసం ఆత్రుతగా ఎదురుచూస్తూ కలత చెందుతున్నారు.నెల రోజులుగా ఆశించిన వర్షాలు లేకపోవటంతో ఖమ్మం జిల్లా లోని తిరుమలాయపాలెం మండల పరిధిలో ఎర్రగడ్డ గ్రామంలో వరుణ దేవుడికి పూజలు చేస్తున్నారు. వర్షంమీదే ఆధారపడి విత్తనాలు నాటి ఎదురుచూస్తున్నారు. రైతులు.సీజన్ దాటిపోతుండడంతో వర్షాభావ పరిస్థితులు తీవ్ర నిరాశ మిగిలుస్తున్నాయి.దీంతో వర్షం కోసం జనం పూజలు చేస్తున్నారు ఎర్రగడ్డ గ్రామంలో వర్షాలు కురవాలని తీరు తీరుగా పూజలు చేస్తున్నారు.మొదట గ్రామంలో పిల్లలు, పెద్దలు అంతా కలిసి గ్రామ నడిబొడ్డున ఉన్నటువంటి బొడ్రాయికి జలాభిషేకాలు చేశారు. ఇలా పూజలు చేస్తే వర్షాలు కురుస్తాయన్నది స్థానికుల నమ్మకం

## నూతన కలెక్టర్‌ను కలిసిన టిఎన్జీవోస్ యూనియన్ నాయకులు





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

ఉమ్మడి వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్, ప్రధాన కార్యదర్శి గాదే వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఉద్యోగులు తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగులుగా తమ బాధ్యతను నెరవేరుస్తూ, సంక్షేమ పథకాలను అందించడంలో ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తామని, అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, దుర్గారావు, ఇంద్రసేనారెడ్డి, సహాయ కార్యదర్శులు, రమాదేవి, రామకృష్ణ, వంశీ, ప్రచార కార్యదర్శి శంకేసి రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జి.సత్యనారాయణ, మహమ్మద్ యూసుఫ్, సునీత, జి.నాయర్, సిటీ కార్యదర్శి మధుచంద్ర, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శి సతీష్, వర్ధన్నపేట అధ్యక్షులు దేవేందర్, నెక్కొండ యూనిట్ కార్యదర్శి కృష్ణ, ఎంజీఎం హాస్పిటల్ యూనిట్ కోశాధికారి నాగేశ్వరరావు, సిటీ కోశాధికారి శ్రీనివాస్, మెడికల్ ఫోరం అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి రజనీకాంత్, వెటర్నరీ ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ ఎడ్యుకేషన్ ఫోరం ప్రశాంత్, నిరంజన్, చందు, మానస, ఐసిడిఎస్ ఫోరం నాయకులు కుమారస్వామి, ప్రవీణ్, మార్కెట్ ఫోరం నాయకులు శివకుమార్, మురళి యాదవ్, వెంకన్న, గంగాధర్, వివేక్, ఈఎస్ఐ హాస్పిటల్ ఫోరం ఆనందరావు, ఆనందం, జిల్లా నాయకులు, రమేష్, నూతన్ ప్రసాద్, భరత్, శ్వేత, శుక్రుమియా, సందీప్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్, మనీలా, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

టైమ్స్ఆఫ్ వార్త - పాలేరు



తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లోని ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మూడవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పర్యటనలో భాగంగా జీళ్ళచెర్వు, కేశవాపురం, ధర్మ తండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్య తండా, లాల్ సింగ్ తండా, గైగొళ్లపల్లి, చౌటపల్లి, బోడియా తండా గ్రామలను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఫకిరాబాద్ వద్ద రైలు ఢీకొని వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నవిపేట్ మండలంలోని ఫకిరాబాద్ రైల్వే గేటు వద్ద సోమవారం రాత్రి రైలు ఢీకొన్న ఘటనలో ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామానికి చెందిన సాయిలు (47 ) అనే వ్యక్తి అవద్ద క్కడికక్కడే మృతి చెందాడు. ఠాణాకలాన్ గ్రామానికి చెందిన సాయిలు ఇదే గ్రామానికి చెందిన మరో ముగ్గరితో కలిసి ఫకీరాబాద్ వద్ద రైలు వస్తున్న సమయంలో రైలు పట్టాలు దాటే క్రమంలో రైలు పట్టాల పై పడి పోయాడు. దీంతో వేగంగా వస్తున్న రైలు సాయిలు పై నుండి వెల్లడంతో శరీరం మూడు బాగాలైంది, తల బాగం వెరై ఎగిరి పడిపోయింది. మొండెం రెండు ముక్కలయింది. నిజామాబాద్ రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంటిపై కూన కప్పులు కప్పే పనికి వెళ్లిన నలుగురు కూలీలు ఫకిరాబాద్‌లో మద్యం సేవించి తిరిగి వస్తుండగా రైలు వస్తుండడంతో గేట్ మెన్ గేటు వేశారు. మద్యం మత్తులో వున్న సాయిలు మిగితా ముగ్గురు స్నేహితులు ఆగకుండా రైలు పట్టాలు దాటి వెళ్ళే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్టు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు.

## పిఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల



**వారణాసి:** గంగామాత తనను దత్తత తీసుకున్నట్లుగా కనపడుతోందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. వరుసగా మూడవసారి తనను ఎన్నుకున్న ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గాన్ని ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన తొలిసారి మంగళవారం సందర్శించారు. దేశవ్యాప్తంగా 9.26 కోట్ల మంది రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి చెందిన 17వ వాయిదా కింద రూ.20,000 కోట్లను మంగళవారం నాడిక్కడ కిసాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో ప్రధాని మోడీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారణాసి ప్రజలు తనను వరుసగా మూడవసారి ఎంపీగానే కాక ప్రధానిగా ఎన్నుకున్నారని తెలిపారు. 2019 ఎన్నికలలో 4.8 లక్షల మె జారిటీతో రెండవసారి వారణాసి నుంచి గెలుపొందిన మోడీ 2024 ఎన్నికలలో ఇక్కడి నుంచి1,52,513 ఓట్ల ఆధిక్యతతతో గెలుపొందారు. ఈ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీ ర్పు అనూహ్యమైందని మోడీ అన్నారు.

## డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో నివసించే భీమయ్య (53) అనా రోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పోశెట్టిగౌడ్, ఆదర్శ్, బాలస్వామి సాగర్, రాజుగౌడ్ తదితరులున్నారు.

## నేడు ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



టైమ్స్ ఆఫ్ వార్త - పాలేరు

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లోని ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మూడవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పర్యటనలో భాగంగా జీళ్ళచెర్వు, కేశవాపురం, ధర్మతండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్య తండా, లాల్ సింగ్ తండా, గైగొళ్లపల్లి, చౌటపల్లి, బోడియా తండా గ్రామలను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువకు ప్రతిపాదన

### పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ అధికారుల ప్రస్తావన

టైమ్స్ఆఫ్ వార్త - పాలేరు



మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువను నిర్మించడం ద్వారా పాలేరు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు ప్రస్తావించారు. దీనికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సుముఖత వ్యక్తం చేసి ఈ విషయాన్ని తన సోదరుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో చర్చించి అమలు చేద్దామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొంగులేటి కట్టుబడి ఉన్నారని ప్రసాద్ రెడ్డి తెలిపారు. పాలేరు క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం అయిన సందర్భంగా పై విషయం చర్చకు వచ్చింది.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9949189066